క్లుప్తంగా

సరస్వతీదేవి విగ్రహావిష్కరణ



సరస్వతీదేవి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు, ఉపాధ్యాయులు

పాతపట్నం: మండలంలోని ప్రహరాజపాలెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సరస్వతీదేవి విగ్రహాన్ని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, బాలమణి గురువారం ఆవిష్కరించారు. దారపు నాగరాజు జ్ఞాపకార్థం పాఠశాలలో సరస్వతీదేవి విగ్రహాన్ని ఏర్పాటు చేశామని రాజేష్, దీప్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకుడు పనుకు మోహన్, ఎస్‌ఎంఎస్ చైర్మన్ డి.సింహాద్రి, హెచ్‌ఎం పి.ప్రభాకరరావు, పి.రామరాజు, జి.రాము, టి.సుధాకర్, ఎం.వరదరావు, సవరయ్య తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం.. ప్రాణదానం



రక్తదానం చేస్తున్న యువకులు

నరసన్నపేట: మండలంలోని చిన్న బొరిగివలసలో జాతీయ సాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా భారత సైనికుల గౌరవార్థం కలాం నంద వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. 39 మంది యువకులు రక్తదానం చేశారు. నరసన్నపేటకు చెందిన మోక్షా బ్లడ్ బ్యాంకు సిబ్బంది రక్త సేకరణ చేపట్టారు. రక్తదాతలకు రూ.మూడు లక్షల విలువ చేసే ప్రమాద బీమా కార్డులను అందించామని సొసైటీ వ్యవస్థాపకుడు పాగోటి రాంబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట పీఏసీఎస్ అధ్యక్షుడు పొన్నాన దాలినాయుడు, గ్రామ పెద్దలు బగ్గు రమణయ్య, రాజాపు అప్పన్న, బొరిగివలస సర్పంచ్ పొన్నాన ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ



నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

ఆమదాలవలస: టైట్లింగ్ యాక్ట్–23ను రద్దు చేయాలని ఆమదాలవలస బార్ అసోసియేషన్ అధ్యక్షురాలు కణితి విజయలక్ష్మిబాయి కోరారు. రాష్ట్ర బార్ అసోసియేషన్ పిలుపు మేరకు గురువారం ఆమదాలవలస జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో నిరసన తెలిపి విధులను బహిష్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

బీసీలకు పెద్దపీట



మాట్లాడుతున్న కార్పొరేషన్ డైరెక్టర్లు

పొందూరు: బీసీలకు పెద్దపీట వేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని బీసీ కులాల కార్పొరేషన్ల డైరెక్టర్లు అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ సీపాన హరిహరరావు ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. బీసీల ఆత్మగౌరవాన్ని సీఎం పెంపొందించారన్నారు. నాయకులు కిల్లి నాగేశ్వరరావు, తూర్పుకాపు కార్పొరేషన్ డైరెక్టర్ కిల్లన సూర్యారావు, నాగవంశం, శ్రీశైన, కుమ్మరి కార్పొరేషన్ల డైరెక్టర్లు గంగిరెడ్ల ఉమాదేవి, పోలాకి నాగభూషణరావు, కాదుర్ల వీరాస్వామి, తదితరులు పాల్గొన్నారు.

50 శాతం రిజర్వేషన్ కల్పించాలి



మాట్లాడుతున్న వెంగళరావు

పాతపట్నం: కేంద్ర ప్రభుత్వం కుల గణన చేపట్టాలని, బీసీలకు చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.వెంగళరావు అన్నారు. రాజ్యాధికారం కోసం మరో స్వాతంత్ర పోరాటం రథయాత్రలో భాగంగా గురువారం సాయంత్రం పాతపట్నం చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు 90 అసెంబ్లీ 13 పార్లమెంట్ స్థానాలు రాష్ట్ర రాజకీయ పార్టీలు సీట్లు కేటాయించాలన్నారు. జాతీయ పార్టీలు 275 పార్లమెంట్ స్థానాల్లో బీసీలకు సీట్లు కేటాయించాలన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీలకు మహిళా సబ్ కోటా కల్పించాలన్నారు. జిల్లా అధ్యక్షుడు పి.చంద్రపతి, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలు నూకనమ్మ, సవిరిగాన ప్రదీప్, మంచు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



సరుబుజ్జిలి: సింధువాడలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన



సారవకోట: జగన్నాథపురంలో సంక్షేమ పథకాల బుక్‌లెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

- శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం
- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన



సరుబుజ్జిలి: వీరమల్లిపేటలో కుళాయిలకు శంకుస్థాపన చేస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

సరుబుజ్జిలి: సచివాలయం వ్యవస్థ ఏర్పాటు చేసి దానికి అనుబంధంగా 50 కుటుంబాలకు గ్రామ వలంటీర్‌ను నియమించి ప్రజల వద్దకే పాలన తీసుకురావడం జరిగిందని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం స్పష్టం చేశారు. మండలంలోని సింధువాడ, వీరమల్లిపేట గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఇప్పటివరకు ఆయా కుటుంబాలకు అందించిన లబ్ధిని వివరించారు. ప్రజలు చెప్పిన పలు రకాల సమస్యలు గురించి అధికారులతో మాట్లాడారు. మరలా ప్రభుత్వ పథకాలు కొనసాగి, రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనించాలంటే ప్రజలంతా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి బాసటగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాహ్వానితుడు కిల్లి వెంకటగోపాల సత్యనారాయణ, వైస్ ఎంపీపీలు జి.వి.శివానందమూర్తి, లావేటి అనిల్‌కుమార్, స్థానిక సర్పంచ్ గోవింద కామేశ్వరి, పార్టీ మండల కన్వీనర్ బెవర మల్లేశ్వరరావు, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మూడద్ల రమణ, కొత్తకోట పీఏసీఎస్ చైర్మన్ కొవిలాపు చంద్రశేఖర్, ఎస్సీ సెల్ డైరెక్టర్ ఎడ్ల ఈశ్వరరావు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

సురక్షితమైన తాగునీరు అందించడమే ధ్యేయం..

ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీటిని అందించే లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం తెలిపారు. సరుబుజ్జిలి మండలంలోని వీరమల్లిపేట గ్రామంలో రూ.29లక్షలతో జల్ జీవన్ మిషన్ ద్వారా నిర్మించిన ఇంటింటికీ తాగునీటి కుళాయిలను ప్రారంభించారు. సింధువాడలో రూ.55లక్షలతో నిర్మించనున్న జల్ జీవన్ మిషన్ పనులకు శంకుస్థాపన చేశారు. ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ పూర్ణమ్మ, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం..

బూర్జ మండలంలోని రామన్నపేటలో నాడు–నేడు ద్వారా నిర్మించిన పాఠశాల భవనం, పాలవలసలో రైతు భరోసా కేంద్రాన్ని స్పీకర్ తమ్మినేని సీతారాం గురువారం ప్రారంభించారు. పాలవలసలో గడపగడపకు నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్నేని దీప, మండల ప్రత్యేకాహ్వానితుడు కర్నేని నాగేశ్వరరావు, టిడ్కో డైరెక్టర్ ఖండాపు గోవిందరావు, జెడ్పీటీసీ సభ్యుడు బెజ్జిపురం రామారావు, వైస్ ఎంపీపీ కరణం కృష్ణంనాయుడు, సచివాలయం కో ఆర్డినేటర్ గుమ్మడి రాంబాబు, డీసీఎంఎస్ మెంబర్ జల్లు బలరాంనాయుడు పాల్గొన్నారు.

అర్హతే ప్రమాణికం..

సారవకోట: అర్హులందరికీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మండలంలోని గొర్రిబంద సచివాలయ పరిధిలోని పార్టీ నాయకులు పల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో బురుజువాడ, రైవాడ, సవరపేట, జగన్నాథపురం గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో గుర్తించిన సమస్యలు వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. మాజీ జెడ్పీటీసీ ధర్మాన పద్మప్రియ, వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ, సర్పంచ్‌లు జన్ని అనిరుద్రుడు, కొండాల బాబూరావు, బాడాన కృష్ణారావు, శంకరబాబు, ఇసై షణ్ముఖరావు, వైస్ ఎంపీపీ గుణుపురం రామారావు, ఎడ్ల అసిరయ్య, లైవ్‌స్టాక్ డవలప్‌మెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు నక్క తులసీదాస్, సారవకోట పీఏసీఎస్ చైర్మన్ గెల్లంకి వెంకటరావు, పార్టీ నాయకులు యాళ్ల శ్యామసుందరరావు, బోర సింహాచలం, తాడేల రామదాస్, రెడ్డి పాపయ్య, తంగి రమణ, ఎంపీడీఓ రాంబాబు, ఈఓపీఆర్డీ రేణుక తదితరులు పాల్గొన్నారు.

● వరి పంట పరిశీలన



ఎల్.ఎన్.పేట: తురకపేట వద్ద అధికారులకు సూచనలిస్తున్న టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ కమల్

మిచాంగ్ తుఫాన్ వల్ల కలిగే నష్టాలను ఆమదాలవలస, నరసన్నపేట, పాతపట్నం నియోజకవర్గాల్లోని అన్ని మండలాల్లో స్థానిక అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కోత కోసి ఉన్న వరి పనలపై ఉప్పు ద్రావణంతో పిచికారీ చేయాలని రైతులకు వ్యవసాయ అధికారులు, వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్తలు సూచించారు. తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. - సాక్షి నెట్‌వర్క్



ఆమదాలవలస రూరల్: వెదుళ్లవలసలో రైతులకు సూచనలు అందజేస్తున్న ఏఓ మోహనరావు



సారవకోట: మండల కేంద్రంలో తడిసిన ధాన్యాన్ని చూపిస్తున్న రైతు



సరుబుజ్జిలి: తురకపేట వద్ద తడిసిన ఓవులపై ఉప్పునీటిని స్ప్రే చేస్తున్న రైతు



ఎల్.ఎన్.పేట: వరి ఓవులను పరిశీలిస్తున్న వ్యవసాయశాఖ సిబ్బంది

11 నుంచి మిషన్ ఇంద్ర ధనస్సు

నరసన్నపేట: ప్రభుత్వం ఉచితంగా పీహెచ్‌సీల ద్వారా పిల్లలకు వేస్తున్న టీకాలు ప్రతి ఒక్కరికీ అందించాలనే ఉద్దేశంతో ఈ నెల 11 నుంచి 16వ తేదీ వరకు మిషన్ ఇంద్ర ధనస్సు పేరిట ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఉర్లాం వైద్యాధికారి సుజాత గురువారం తెలిపారు. ఎవరైనా ఐదేళ్లలోపు పిల్లలు టీకాలు వేసుకోకపోతే అటువంటి వారిని గుర్తించి ఈ కార్యక్రమంలో టీకాలు వేస్తామన్నారు. ఐదేళ్లలోపు పిల్లలందరికీ విధిగా టీకాలు వేయించాలని ఆమె తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమం నాలుగు రౌండ్లలో చేపడుతున్నామని, ఇప్పటికే ఒక రౌండ్ పూర్తయిందన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ సిబ్బంది విధిగా పాల్గొనాలని సూచించారు.

కులగణన బాధ్యతగా చేపట్టాలి

- ప్రత్యేక అధికారి కవిత



మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి కవిత

నరసన్నపేట: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కులగణనను గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు బాధ్యతగా చేపట్టాలని నరసన్నపేట స్పెషల్ ఆఫీసర్, దివ్యాంగశాఖ ఏడీ కవిత అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కులగణన ఎలా చేపట్టాలి, దీంట్లో ఎవరెవరు భాగస్వామ్యం కావాలి అనేది వివరించారు. తప్పులు లేకుండా, ఇళ్లు తప్పకుండా చేయాలన్నారు. ఎంపీడీఓ మధుసూదనరావు మాట్లాడుతూ కులగణన ప్రాధాన్యతను వివరించారు. ఈ సర్వే కేవలం యాప్‌లోనే చేయాలని, కుటుంబంలో ఉన్న సభ్యులందరి వివరాలు నమోదుచేసి వారి వేలిముద్రలు సేకరించాలన్నారు. సర్వే యాప్‌లో దాదాపుగా 60 శాతం వివరాలు పాతవి ఉంటాయని, మిగిలిన 40 శాతం వివరాలు తెలుసుకుని నమోదు చేయాలన్నారు. ఇప్పటికే సచివాలయాల పరిధిలో వలంటీర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతు రామారావు, నరసన్నపేట సర్పంచ్ బూరల్లి శంకర్, పొందర సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజాపు అప్పన్న, కళింగ కోమట్లు కార్పొరేషన్ డైరెక్టర్ పి.సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమమే సీఎం జగన్ ధ్యేయం

ప్రజాసంక్షేమమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని సచివాలయాల పరిధిలో గురువారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ఏర్పడిన తర్వాత చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. గత టీడీపీ ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి మధ్య తేడా గుర్తించాలన్నారు. గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. - సాక్షి నెట్‌వర్క్



మెళియాపుట్టి: పరశురాంపురంలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి



జలుమూరు: మర్రివలసలో సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



ఆమదాలవలస రూరల్: వంజంగిలో సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



నరసన్నపేట: సచివాలయం–2లో సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



పాతపట్నం: చంగుడిలో సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

సమగ్ర భూ సర్వేతో మేలు

ఎల్.ఎన్.పేట: రైతులకు న్యాయం చేసేందుకే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సమగ్ర భూముల రీసర్వేను చేపట్టడం జరిగిందని టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ కమర్ అన్నారు. మండలంలోని బొర్రంపేట గ్రామ సచివాలయంలో గురువారం ఆయన రీసర్వేకు సంబంధించి రైతులతో సమావేశమయ్యారు. జంబాడ రెవెన్యూ పరిధిలో 490 ఎల్‌పీఎంలు వచ్చాయన్నారు. రైతుల పేర్లు, భూముల వివరాలు, సర్వే నంబర్లను సర్వేయర్ తిరుమలరావు చదివి వినిపించారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని రైతులను కోరారు. జంబాడ రెవెన్యూ పరిధిలో కడగండి రిజర్వాయర్ నిర్మించారని, రైతుల నుంచి భూమి సేకరించారని, కొందరికి ఇప్పటికీ పరిహారం అందలేదని సబ్ కలెక్టర్ దృష్టికి రైతు ఎం.నీలంనాయుడుతోపాటు పలువురు తీసుకువచ్చారు.

సంబంధిత కార్యాలయం నుంచి ఎల్‌ఏ (భూసేకరణ) రికార్డులు తెప్పించి రైతుల నుంచి ఎంత భూమి సేకరించారు, ఎంత మందికి పరిహారం ఇచ్చారు, ఇంకా ఎందరు రైతులు మిగిలి ఉన్నారో తెలుసుకుని న్యాయం చేస్తామని సబ్ కలెక్టర్ భరోసా ఇచ్చారు. సర్వే ప్రక్రియకు రైతులు సహకరించాలన్నారు. అన్యాయం జరిగిందని భావిస్తే తగిన ఆధారాలతో ఫిర్యాదు చేయాలన్నారు. విచారణ జరిపి వాస్తవాలు తెలుసుకుని న్యాయం చేస్తామన్నారు.

నేత్ర చికిత్సకు 23 మంది ఎంపిక



ప్రత్యేక వాహనం ద్వారా తరలిస్తున్న దృశ్యం

కొత్తూరు: కంటి ఆపరేషన్లను ఉచితంగా చేసేందుకు 23 మందిని ప్రత్యేక వాహనం ద్వారా శ్రీకాకుళం శంకర్ ఫౌండేషన్ కంటి ఆస్పత్రికి తీసుకువెళ్లినట్లు కొత్తూరు సీహెచ్‌సీ ఆప్తాలమిక్ ఆఫీసర్ డాక్టర్ ఇప్పిలి జానకిరామయ్య గురువారం తెలిపారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఎంపిక చేసిన వారికి కంటి ఆపరేషన్లు చేస్తామన్నారు. వైఎస్సార్‌సీపీ మండల ప్రధాన కార్యదర్శి పంకజదాస్ ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

మెళియాపుట్టి: మండలంలోని పరశురాంపురం రైతు భరోసా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి గురువారం ప్రారంభించారు. రైతులతో సమావేశమయ్యారు. ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా ధాన్యం కొనుగోలు చేపడుతుందన్నారు. కనీస మద్దతు ధర ఏ–గ్రేడ్ రకానికి రూ.2203, సాధారణ రకానికి రూ.2183 చెల్లిస్తున్నామన్నారు. రవాణా, సంచులు, లేబర్ చార్జి, ధాన్యం సొమ్ము 21 రోజుల్లో రైతుల ఖాతాల్లో జమ అవుతాయన్నారు. మండల వ్యవసాయశాఖ అధికారి ధానకర్ణుడు మాట్లాడతూ.. ధాన్యం మిల్లులకు తరలించడానికి ట్రాక్టర్‌లను ఏర్పాటు చేశామన్నారు. చాపర, పలాస, టెక్కలి మిల్లులకు తరలించే వీలుందని, మిల్లుల వద్ద కస్టోడియల్ అధికారులు పర్యవేక్షణలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. సమస్యలుంటే గ్రామ వ్యవసాయ సహాయకుల దృష్టికి తీసుకురావాలన్నారు. వైఎస్సార్ సీపీ మండల నాయకులు ఉదయ్‌కుమార్, పల్లియోగి, వ్యవసాయ సలహాదారుడు అలికాన మాధవరావు, బి.తేజారావు. పరశురాంపురం సర్పంచ్ ప్రసాద్, చీపురుపల్లి సర్పంచ్ ఈశ్వరరావు, తహసీల్దార్ సరోజిని, వీఏఏ శరత్ పాల్గొన్నారు.

మండల సమావేశం రేపు

ఆమదాలవలస రూరల్: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఉదయం 10 గంటలకు ఎంపీపీ తమ్మినేని శారద అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వంచనున్నారు. ఈ మేరకు ఎంపీడీఓ ఎస్.వాసుదేవరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఎంపీటీసీ, సర్పంచ్‌లు, మండల స్థాయి అధికారులు హాజరు కావాలన్నారు.

తక్షణసాయం అందజేత

జలుమూరు: మండలంలోని పెద్దదూగాం గ్రామానికి చెందిన కోర్నాల మిన్నారావు ఇటీవల మృతి చెందారు. వైఎస్సార్ బీమా తక్షణ సాయం కింద మంజూరైన రూ.10 వేలను మృతుడి తండ్రి పాలయ్యకు సర్పంచ్ తర్ర మాధవి గురువారం అందించారు. సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

భవిత కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

సారవకోట: భవిత కేంద్రాలను దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ ఎం.వి.రమణ సూచించారు. దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం స్థానిక భవిత కేంద్రంలో నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దివ్యాంగుల్లో మానసిక స్థైర్యాన్ని నింపేందుకు తల్లిదండ్రులు కృషి చేయాలని, వారిని భవిత కేంద్రాలకు తసుకువస్తే ఆరోగ్య పరిస్థితి మెరుగుపడుతుందన్నారు. ఎంఈఓ–2 భూలక్ష్మి, ఐఈఆర్టీలు సంధ్య, పూర్ణిమ, సీఆర్పీ ప్రసాద్, ఉపాధ్యాయుడు అప్పన్న పాల్గొన్నారు.

నిలిచిన సేవలు

నరసన్నపేట: స్థానిక పాతబస్టాండ్ ఏరియాలో విద్యుత్ సరఫరాలో మంగళవారం హైఓల్టేజీ రావడంతో ఎస్‌బీఐతోపాటు పోస్టాఫీస్‌లో ఉన్న కంప్యూటర్లు కాలిపోయాయి. బుధ, గురువారాల్లో సేవలు నిలిచిపోయాయి. ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చామని త్వరలో కంప్యూటర్లు సరిచేసి సేవలు పునరుద్ధరిస్తామని పోస్టు మాస్టర్ పంగ శివయ్య తెలిపారు. జిల్లా పోస్టాఫీస్ అధికారులు పరిశీలించి వెళ్లారని తెలిపారు. ఎస్‌బీఐలో కూడా శుక్రవారానికల్లా సేవలు పునరుద్ధరిస్తామని బ్యాంక్ సిబ్బంది తెలిపారు.

నేడు కులగణనపై రౌండ్ టేబుల్ సమావేశం

ఆమదాలవలస రూరల్: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి కులగణన సర్వేపై రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎంపీడీఓ ఎస్.వాసుదేవరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు హాజరుకావాలన్నారు.

నేడు మూలసవలాపురంలో గడపగడపకు మన ప్రభుత్వం

సరుబుజ్జిలి: మండలంలోని మూలసవలాపురం పంచాయతీ పరిధిలోని తురకపేట, తురకపేట కాలనీ, వ్యాసులపేట గ్రామాల్లో శుక్రవారం ఉదయం 7.30 నుంచి స్పీకర్ తమ్మినేని సీతారాం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆమదాలవలసలోని స్పీకర్ క్యాంప్ కార్యాలయం నుంచి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని వెల్లడించారు.